వైఎస్సార్ రైతు భరోసా

- ప్రతి రైతు కుటుంబానికి పెట్టుబడి కోసం రూ. 50 వేలు ఇస్తాం. పంట వేసే సమయానికి మే నెలలో రూ.12,500 చొప్పున వరుసగా నాలుగేళ్లు రెండవ సంవత్సరం నుంచి ఇస్తాం.
- పంట బీమా గురించి రైతులు ఆలోచించాల్సిన పని లేదు. రైతన్న చెల్లించాల్సిన బీమా ప్రీమియం మొత్తాన్ని మేమే చెల్లిస్తాం
- రైతన్నలకి వడ్డీలేని పంట రుణాలు ఇస్తాం.
- రైతులకు ఉచితంగా బోర్లు వేయిస్తాం
- వ్యవసాయానికి పగటిపూటే 9 గం. ఉచిత కరెంట్
- అక్వా రైతులకు కరెంటు చార్జీలు యూనిట్ రూ.1.50కే ఇస్తాం
- రూ. 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు, గిట్టుబాటు ధరకు గ్యారంటీ ఇస్తాం. పంట వేసే ముందే రేట్లు కూడా ప్రకటిస్తాం.
- రూ. 4 వేల కోట్లతో ప్రకృతి విపత్తుల సహాయక నిధి ఏర్పాటు
- ప్రతి మండలంలో శీతలీకరణ గిడ్డంగులు, గోదాములు మరియు అవసరం మేరకు ప్రతి నియోజకవర్గంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తాం
- మొదటి ఏడాది సహకార రంగాన్ని పునరుద్ధరిస్తాం. రెండవ ఏడాది నుంచి సహకార డైరీకి పాలు పోసే ప్రతి పాడి రైతుకు లీటరుకు రూ. 4 బోనస్
- వ్యవసాయ ట్రాక్టర్లకు రోడ్ టాక్స్ రద్దు చేస్తాం
- ప్రమాదవశాత్తు లేదా ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి వైయస్ఆర్ బీమా ద్వారా రూ. 7 లక్షలు ఇస్తాం. అంతే కాదు ఆ డబ్బును అప్పలవాళ్ళకు చెందకుండా అసెంబ్లీలో చట్టాన్ని తీసుకువచ్చి ఆ రైతు కుటుంబానికి అండగా ఉంటాం.
- గొర్రెల కాపరులకు చనిపోయిన ప్రతి గొర్రెకు రూ.6 వేలు బీమా అందిస్తాం.

సంవత్సరానికి రూ. 12,500 – 1 లక్ష

(12,500 + ఉచిత బోర్లు + ఉచిత విద్యుత్తు + 0% వడ్డీ సొమ్ము + ట్రాక్టర్ల రోడ్ టాక్స్)

వైఎస్సార్ ఆరోగ్యశ్రీ

- వైద్యం ఖర్చు రూ. 1,000 దాటితే ఆరోగ్యశ్రీ వర్తింపు
- ఎన్ని లక్షలు ఖర్చయినా ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తిగా ఉచిత వైద్యం
- ఎక్కడ చికిత్స చేయించుకున్నా (హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై మొదలగునవి) ఆరోగ్యశ్రీ వర్తింపు
- అన్ని రకాల వ్యాధులు, ఆపరేషన్లు ఆరోగ్యశ్రీ పరిధిలోకి
- ఆపరేషన్ లేదా, జబ్బు చేసిన వ్యక్తికి చికిత్స తరువాత విశ్రాంతి సమయంలో ఆ కుటుంబం బతకటానికి అండగా ఆర్థిక సహాయం
- కిడ్నీ వ్యాధి, తలసేమియా ఇంకా ఇటువంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రత్యక్షంగా రూ.10,000 పింఛన్ నెల నెలా ఇస్తాం
- ఆరోగ్యశ్రీ సేవలు ఇంకా మెరుగ్గా పకడ్బందీగా అందిస్తూనే మరోవైపు రెండేళ్లలోగా కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను తీర్చిదిద్దుతాం. ప్రస్తుత ప్రభుత్వ ఆసుపత్రుల ముఖచిత్రాలు (ఫోటోలు) మీముందుంచుతాం. రెండేళ్ళ తర్వాత ఆ ఆసుపత్రి దశ దిశ మార్చి మారిన ముఖచిత్రాలు మీ ముందుంచుతాం. ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్ల సంఖ్య పెంచేవిధంగా చర్యలు తీసుకుంటాం.

సంవత్సరానికి రూ. 1 లక్ష – 10 లక్షలు

వైఎస్సార్ చేయూత

- వైయస్ఆర్ చేయూత ద్వారా ప్రతి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అక్కలకు తోడుగా ఉంటాం.
- ప్రస్తుత కార్పొరేషన్ల వ్యవస్థను ప్రక్షాళన చేస్తూ అందరికీ మేలు జరిగేలా, ఏ కొందరికో అరకొర ఇస్తూ అది కూడా లంచం లేనిదే ఇవ్వని పరిస్థితులను మారుస్తూ పారదర్శక ప్రమాణాలను తీసుకువస్తాం
- 45 సంవత్సరాలు నిండిన ప్రతి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అక్కలకు వైఎస్సార్ చేయూత ద్వారా మొదటి ఏడాది తరువాత దశలవారీగా రూ. 75 వేలు ఆయా కార్పొరేషన్ల ద్వారా ఉచితంగా ఇస్తాం.

రూ. 75,000

పింఛన్ల పెంపు

- ప్రస్తుతం ఉన్న పింఛన్ల అర్హత వయస్సు 65 నుంచి 60 సంవత్సరాలకి తగ్గిస్తాం
- అవ్వ తాతకి పింఛన్ రూ. 3,000 వరకు పెంచుకుంటూ పోతాం
- వికలాంగులకు పింఛన్ రూ.3,000 ఇస్తాం.

సంవత్సరానికి

రూ. 36,000-72,000

పేదలందరికీ ఇళ్ళు

- ఇల్లు లేని పేదలందరికీ, పార్టీలు, కులాలు, మతాలు, వర్గాలు చూడకుండా పక్కా ఇళ్ళు కట్టిస్తాం
- ఐదేళ్లలో 25 లక్షల పక్కా ఇళ్ళు కట్టిస్తాం
- ఇల్లు ఇచ్చే రోజునే ఆ ఇంట్లోని అక్కచెల్లెమ్మల పేరుతో రిజిస్ట్రేషన్
- అంతేకాదు డబ్బు అవసరమైతే అదే ఇంటి మీద పావలా వడ్డీకే రుణం వచ్చేట్టుగా బ్యాంక్‌లతో మాట్లాడుతాం

రూ. 2-5 లక్షలు

ప్రతి ఇంటికి నవరత్నాల ద్వారా



ఫీజు రీయింబర్స్‌మెంట్

- పేదవాడి చదువుకు అయ్యే ఖర్చును పూర్తిగా భరిస్తాం
- పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు వసతి, భోజనం కోసం అదనంగా ఏటా రూ. 20 వేలు ప్రతి విద్యార్థికీ ఇస్తాం.

సంవత్సరానికి

రూ. 1 లక్ష – 1,50,000

(ఫీజు ఎంతైతే అంతా + రూ.20,000)

వైఎస్సార్ జలయజ్ఞం

- దివంగత మహానేత వైఎస్ఆర్ కలలు కన్న జలయజ్ఞాన్ని పూర్తి చేస్తాం
- పోలవరం, పూలసుబ్బయ్య, వెలిగొండ సహా అన్ని ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేస్తాం.
- చెరువుల ప్రాముఖ్యత ఉన్న రాయలసీమ, ఉత్తరాంధ్రల్లో చెరువులను పునరుద్ధరిస్తాం, జలకళను తీసుకొస్తాం.

లక్షలాది రైతు కుటుంబాలకు వెలకట్టలేని లబ్ధి

యువత - ఉపాధి

- ప్రత్యేక హోదా సాధనకోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నాము. సాధించేవరకు చేస్తూనే ఉంటాం. హోదా సాధన ద్వారా ఉద్యోగాల విప్లవం తీసుకొస్తాం.
- ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయం ద్వారా అదే ఊరిలో 10 మంది యువతకి ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తాం
- అంతేకాదు ప్రతి గ్రామంలో 50 ఇళ్లకు ఒకరు చొప్పున సేవా దృక్పథం ఉన్న యువతీ/యువకుడ్ని నెలకు రూ.5 వేల గౌరవ వేతనంతో గ్రామ వాలంటీర్‌గా నియమిస్తాం. వారు గ్రామ సచివాలయానికి అనుసంధానకర్తగా ఉండి ఆ 50 ఇళ్లకు ప్రభుత్వ పథకాలు, వాటిలో భాగంగా నవరత్నాల ద్వారా అందించే పథకాలు, వైఎస్ఆర్ రైతు భరోసా నుండి వైఎస్ఆర్ చేయూత వరకు అన్ని పథకాలు ఇంటి వద్దకే అందేలా డోర్ డెలివరీ చేస్తారు. వీళ్లకి ఇంతకన్నా మెరుగైన ఉద్యోగాలు బయట ఎక్కడైనా వచ్చేవరకూ సేవా దృక్పథంతో ఈ సేవలను ఆ గ్రామంలో అందిస్తారు.
- ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, రేషన్, పింఛన్ మొదలగు సమస్య ఏదైనా 72 గంటల్లోనే గ్రామ సచివాలయాల ద్వారా పరిష్కరిస్తాం.
- రాష్ట్రంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న దాదాపు 2,32,000 ఉద్యోగాలను భర్తీ చేయడంతోపాటు ప్రతి సంవత్సరం జనవరి 1వ తేదీన ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి క్యాలెండర్‌ను విడుదల చేస్తాం
- ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పరిశ్రమల్లో 75% ఉద్యోగాలు స్థానికులకే ఇచ్చేలా అసెంబ్లీ మొదటి సమావేశాల్లోనే బిల్లును తీసుకొస్తాం.
- గవర్నమెంట్ కాంట్రాక్టులు ఏవైతే ఉంటాయో కార్లు, బస్సులు అద్దెకు తీసుకోవడం మొదలు, ఇంకా ఇటువంటి ఇతరత్రా ఆదాయాన్నిచ్చే గవర్నమెంట్ కాంట్రాక్టులు అన్నీ నిరుద్యోగ యువతకే ఇచ్చేట్టుగా చట్టాన్ని తెస్తాం. అంతేకాదు వారికి తోడుగా వుండేందుకు, వారు కార్లు కాని, బస్సులు కాని ఇతరత్రా వాహనాలు, పరికరాలు కొనేందుకు సబ్సిడీ కూడా ఇస్తాం. అంతేకాదు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 50% రిజర్వేషన్ కూడా కేటాయిస్తాం.

2,32,000 ఉద్యోగాల భర్తీ

గ్రామ సచివాలయాల్లో 1,60,000 ఉద్యోగాలు

3,50,000 గ్రామ వాలంటీర్లు

వైఎస్సార్ ఆసరా

- ఎన్నికల రోజు వరకు అక్కచెల్లెమ్మలకు ఉన్న పాడుపు సంఘాల రుణాల మొత్తం సొమ్మును 4 దఫాలుగా నేరుగా మీ చేతికే అందిస్తాం.
- అంతే కాదు మళ్లీ సున్నా వడ్డీకే రుణాల విప్లవం తెస్తాం. ఆ వడ్డీ డబ్బు మేమే బ్యాంక్‌లకు అక్కచెల్లెమ్మల తరఫున కడతాం!

సంవత్సరానికి రూ. 50,000

అమ్మ ఒడి

- పేదింటి పిల్లల చదువుల కోసం ఏ తల్లీ భయపడొద్దు.
- పిల్లలను బడికి పంపితే చాలు ప్రతి తల్లికీ సంవత్సరానికి రూ.15,000 ఇస్తాం

సంవత్సరానికి రూ. 15,000

మద్యపాన నిషేధం

- కాపురాల్లో మద్యం చిచ్చుపెడుతోంది
- మానవ సంబంధాలు ధ్వంసమైపోతున్నాయి
- అందుకే అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు దశల్లో మద్యాన్ని నిషేధిస్తాం.

లక్షలాది కుటుంబాల్లో వెలకట్టలేని సంతోషం

మన ఇంటికి వైఎస్ పాలన వస్తుంది